# సమాసాలు

291. సమర్థంబులగు పదంబులు ఏకపదమగుటను ఏమంటారు?

జ. సమాసము

292. 'సమాసమనగా సంయోగ దశయందు కలిగెడు విభక్తిలోపాత్మక పదస్వరూప సంగ్రహం' అని నిర్వచించింది?

జ. ప్రౌఢ వ్యాకర్త

293. లోపించిన విభక్తీ ప్రత్యయమును చేర్చి చెప్పుటను ఏమంటారు?

జ. విగ్రహవాక్యం

294. భాషను బట్టి సమాసములను ఎలా విభజించొచ్చు?

జ. సాంస్కృతికము, ఆచ్ఛికం, మిశ్రమం

295. సాంస్కృతిక సమాసం ఎన్ని రకాలు?

జ. రెండు

296. కేవలం సంస్కృతపదాలతో ఏర్పడే సమాసం ?

జ. సిద్ధ సమాసం

297. తత్సమ పదాలతో ఏర్పడే సమాసం ?

జ. సాధ్యసమాసం

298. సిద్ధ సమాసానికి ఉదాహరణ?

జ. రాజాజ్ఞ

299. సాధ్య సమాసానికి ఉదాహరణలు?

జ. తటాకంబునుదకము, రాజునాజ్ఞ, విదాతృనానతి

SAKSHI

300. కేవలం తెలుగు పదాలతో ఏర్పడే సమాసం?

జ. ఆచ్ఛికం

301. తెలుగు పదాలతో ఏర్పడిన సమాసానికి ఉదాహరణలు?

జ. లచ్చిమగడు, చెఱువు నీరు

302. తత్సమపదానికి, తెలుగు పదానికి మధ్య సమాసం జరిగితే అది?

జ. మిశ్రమం

303. మిశ్రమసమాసానికి ఉదాహరణ?

జ. సిరివల్లభుడు

304. ఉత్తరపద అర్థం ప్రధానంగా ఉండే సమాసం?

జ. తత్పురుషం

305. తత్పురుష సమాసానికి మరో పేరు?

జ. వ్యధికరణం

306. ద్వితీయాదులకు మీది పదంబుతోడ ఏర్పడే సమాసం?

జ. వ్యధికరణం

307. ప్రథమా తత్పురుషానికి ఉదాహరణలు?

జ. మధ్యాహ్నం, నడిరేయి, ఊర్ధ్వకాయం

308. ద్వితీయా తత్పురుషానికి ఉదాహరణలు?

జ. విద్యార్థి, చక్రధారి, బ్రహ్మవిత్తములు

309. తృతీయా తత్పురుషకు ఉదాహరణలు?

జ. కనకాభిషేకం, విధికృతం, పురుషార్జితం

310. విశేషణ, విశేష్యాలతో ఏర్పడే సమాసం ?

జ. కర్మధారయం

311. చతుర్థీ తత్పురుషానికి ఉదాహరణలు?

జ. పరోపకారం, యూపదారువు

312. కర్మధారయ సమాసానికి మరో పేరు?

జ. సమానాధికరణం

313. పంచమీ తత్పురుషకు ఉదాహరణలు?

జ. అగ్నిభయం, ప్రాణాధికుడు, మృత్యుభయం

314. సంఖ్యా వాచకం పూర్వపదంగా ఉన్న సమాసం?

జ. ద్విగు

315. ప్రథమా తత్పురుష సమాసానికి మరో పేరు?

జ. ఏకదేశ

316. సమాసంలో విశేష్యం రెండో పదంగా విశేషణం మొదటి పదంగా ఉండే సమాసమేది?

జ. విశేషణ పూర్వపద కర్మధారయం

317. శత్రాజ్ఞ ఏ తత్పురుషానికి ఉదాహరణ?

జ. షష్ఠీ

318. విశేషణ ఉత్తరపద కర్మధారయ సమాసానికి ఉదాహరణలు?

జ. పురుషోత్తముడు, కవిప్రవరుడు, కపోతవృద్ధం

319. ధరణీసురుడు ఏ తత్పురుష సమాసానికి ఉదాహరణ?

జ. సప్తమీ

320. సమాసంలో రెండూ విశేషణాలు గల సమాసానికి ఉదాహరణ?

జ. ధీరోదాత్తుడు, హృద్యోదాత్తం

321. ఉభయపదార్థ ప్రధానమైన సమాసమును ఏమంటారు?

జ. ద్వంద్వ సమాసం

322. ఉపమాన ఉపమేయాలతో ఏర్పడే సమాసం ?

జ. కర్మధారయ

323. సప్తమీ తత్పురుషకు ఉదాహరణ కానిది?

జ. జడివాన, మాతృహృదయం

324. వ్యతిరేకార్థాన్ని తెలియజేసే సమాసం?

జ. నఞ్ తత్పురుష

325. 'మేఘశ్యాముడు' ఏ సమాసానికి ఉదాహరణ?

జ. ఉపమాన పూర్వపద కర్మధారయం

326. 'చిగురుకేలు' అనే సమాసపదంలో చిగురు అనేది?

జ. ఉపమానం

327. నఞ్ తత్పురుష సమాసానికి ఉదాహరణ ?

జ. అసత్యం, అన్యాయం, అనంతం

328. మృదుమధురం అనేది ఏ కర్మధారయ సమాసం?

జ. విశేషణ ఉభయపద

329. సంస్కృతంలో ఏవ అనేది?

జ. అవధారణం

330. ఉపమాన ఉత్తరపద కర్మధారయానికి ఉదాహరణలు?

జ. కరకమలము, తనూలత, పాదపద్మం

331. అవధారణ పూర్వపద కర్మధారయ సమాసానికి మరోపేరు?

జ. రూపకసమాసం

332. అన్యపదార్థ ప్రధానమైన సమాసమును ఏమంటారు?

జ. బహువ్రీహి

333. రెండు విడతలు అనేది ?

జ. ద్విగు సమాసం

334. రెండు కంటే ఎక్కువ అర్థప్రాధాన్యమున్న పదాలతో ఏర్పడే సమాసం?

జ. బహుపద ద్వంద్వం

335. బహువ్రీహి సమాసానికి ఉదాహరణలు?

జ. పినాకపాణి, చతుర్ముఖుడు, ధనుర్బాణపాణి

336. పూర్వపద అర్థం ప్రధానంగా ఉండే సమాసం?

జ. అవ్యయీభావ

337. సకుటుంబం, సపరివారం అనేపదాలు ఏ సమాసానికి ఉదాహరణలు?

జ. అవ్యయీభావ

338. సమాసం ఏర్పడడానికి ముందున్న విభక్తీ ప్రత్యయంతో కూడిన రూపాన్ని ఏమంటారు?

జ. విగ్రహవాక్యం

339. కాశికా పట్టణం ఏ సమాసానికి ఉదాహరణ?

జ. సంభావనా పూర్వపద కర్మధారయం

340. రూపక సమాసానికి ఉదాహరణ ?

జ. విద్యాధనం, సంసార సాగరం

SAKSHI